

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

## మునుగోడు అభివృద్ధి కోసం కూసుకుంట్లను గెలిపించాలి

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి

నాంపల్లి, నవంబర్ 20 : మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ప్రజలు మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. మంగళవారం నాంపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి సంజీవ ఆధ్వర్యంలో 200 మంది ఆ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి పాల్వాయి స్రవంతి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఏటిదొడ్ల ప్రభాకర్ రెడ్డి, ఎద్దుల పృథ్వీరాజ్, పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గౌరు కిరణ్, కోరె కిషన్ పాల్గొన్నారు

చండూరు : బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో చండూరు పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో చొప్పరి లింగయ్య యాదవ్, కారింగు మల్లికార్జున్, ఇడికోజు వెంకటాచారితో పాటు మరో 20 మంది ఉన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మంచుకొండ కీర్తిసంజయ్, నాయకులు మాజీ ఎంపీటీసీ రాపోలు నారాయణ, కట్ట అంజయ్య, లింగయ్య, వెంకటేశం, నగేశ్, ప్రవీణ్, శ్యామ్‌యాదవ్ పాల్గొన్నారు.

## మునుగోడు అభివృద్ధి కోసం కూసుకుంట్లను గెలిపించాలి

- ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల సతీమణి అరుణ

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 20 : మునుగోడు నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల్లో ప్రతి గల్లీలో సీసీ రోడ్లు వేయడంతో వీధులన్నీ అద్దంలా కనిపిస్తున్నాయని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల సతీమణి అరుణ కోరారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఆయన కుటుంబ సభ్యులు సోమవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోవలంటే మళ్లీ బీఆర్‌ఎస్ గెలువాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళలంతా కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌కు అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లారి భిక్షం, నాయకులు జక్కడి ధన్వంత్‌రెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, ఏర్పుల అంజమ్మ, ఎడ్ల సత్తయ్య, బాకారం వెంకటేశం, పాలకూర్ల సతీశ్, రాచకొండ గిరి, చంద్రశేఖర్, నయీం షరీఫ్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే మునుగోడు మరింత అభివృద్ధి

- కాంగ్రెస్ గ్యారంటీలు నమ్మి మోసపోవద్దు
- స్వార్థ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- బీఆర్‌ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



కొంపెల్లి గ్రామంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు, నవంబర్ 20 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి కోసం మరో మారు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని కోతులారం, చల్మెడ, వెల్మకన్నె, కల్వకుంట్ల, కొంపెల్లి, చీకటిమామిడి, ఎల్గలగూడెం, జక్కలవారీగూడెం, రావిగూడెం, జమస్తాన్‌పల్లి, గుండ్లోరిగూడెం, దుబ్బకాల్వ, సోలిపురం గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కోతులారం గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. నియోకవర్గంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ఎమ్మెల్సీగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా పనిచేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గానికి చేసింది శూన్యమన్నారు. తన సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ ఎన్నికల బరిలో నిలిచే రాజగోపాల్‌రెడ్డి లాంటి వారికి ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. 2018 ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డిని నమ్మి గెలిపిస్తే 18వేల కోట్ల రూపాయలకు బీజేపీకి అమ్ముడుపోయాడని, ఇప్పుడు గెలిపిస్తే మళ్లీ అమ్ముడు పోతాడని పేర్కొన్నారు. ఏ రోజు ఏ పార్టీలో ఉంటాడో తెలియని వ్యక్తిని నమ్మి మోస పోవద్దని ప్రజలకు సూచించారు. ఉప ఎన్నికల అనంతరం రూ.570కోట్లతో నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధి పనుల చేపట్టామని, మిగిలిన పనులను ఎన్నికల అనంతంరం కొనసాగిస్తామన్నారు. ఎన్నికలప్పుడు వచ్చేనాయకుల కల్లిబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోమారు గెలిపించాలని కోరారు. మరోసారి తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పలు గ్రామాల్లో ప్రచార సమయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే కూసుకుంట్ల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బండ పురుశోత్తంరెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, జాజుల పారిజాతాసత్యనారాయణ, బంగారు రవి, జక్కలి లోకేశ్, కందుల లింగస్వామి, కందుల అనిల్, పగిళ్ల సతీశ్, మద్ది ప్రవీణ్‌రెడ్డి, వనం రమేశ్, మదనబోయిన పరమేశ్‌యాదవ్, బుర్రి వెంకట్‌రెడ్డి, సింగపంగ అశోక్, మేక మహేందర్‌రెడ్డి, వెణుగోపాల్‌రెడ్డి, బోయపర్తి సురేందర్, సైదులు, జీడిమెట్ల వెంకటేశం, చింతల శ్రీను, పెంటయ్య, కాశయ్య, వెంకటేశం, చండూరుమార్కెట్ కమిటీ డైక్టర్ ఏరుకొండ శ్రీను, నాగరాజు, మారగోని అంజయ్యగౌడ్, సింగం సైదలు ,మాదగోని శంకర్, ఎస్కే. హుస్సేన్, పద్మారావు, డీవీరావు, పల్లె సైదులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



వెల్మకన్నె గ్రామంలో ఎమ్మెల్యే ప్రచారానికి అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, బీఆర్‌ఎస్ శ్రేణులు

## బీఆర్‌ఎస్ గెలుపుతోనే ప్రగతి పరుగులు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 20 : మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలువాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దండు మల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ సీరాజ్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే ఆయనకు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందాయని, వాటి లబ్ధిదారులందరూ కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, నాయకులు సోమ శ్రీధర్‌రెడ్డి, సుక్క రవి, సిగ మహేశ్‌గౌడ్, పొట్లపల్లి శివశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

## సంక్షేమ సర్కారు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

- రైతుబంధు సమితి మండల కన్వీనర్ రవీందర్‌రెడ్డి



కాంగ్రెస్ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రవీందర్ రెడ్డి

నాంపల్లి, నవంబర్ 20 : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు మరో మారు గెలిపించాలని రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి కోరారు. మంగళవారం నరసింహులగూడెం కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి రవీందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, సర్పంచ్ బల్గూరి విష్ణువర్ధన్, ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు సభావత్ సర్దార్‌నాయక్, నాయకులు నడింపల్లి యాదయ్య, బెక్కం రమేశ్, బల్లూరి విజయ్, ఉపసర్పంచ్ బెల్లంకొండ నరసింహ, జాల వెంకటయ్య, బీసు వల్లయ్య, బలుగురి జనార్ధన్, కొమ్మనబోయిన యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.

### నాంపల్లిలో భారీ ర్యాలీ

బీఆర్‌ఎస్ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాంపల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, నక్క రవీందర్, ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, నాంపల్లి సంజీవ, ఇట్టెం వెంకట్‌రెడ్డి, నక్క చంద్రశేఖర్, నాంపల్లి సత్తయ్య, గౌరీ కిరణ్, కామిశెట్టి పండు, పూల చక్రి, పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కుంభం చరణ్‌రెడ్డి, బెల్లి సత్తయ్య అధిక సంఖ్యలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## గొల్లకురుమల మద్దతు బీఆర్‌ఎస్‌కే

మర్రిగూడ, నవంబర్ 20 : గొల్లకురుమల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నాడని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో గొల్లకురుమలు బీఆర్‌ఎస్‌కే మద్దతు తెలుపుతున్నట్లు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ గొల్లకురుమల ఆర్థికాభివృద్ధికి గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 7లక్షల గొర్రెల యూనిట్లు, మర్రిగూడ మండలంలో 12 వందల యూనిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. దాంతో పాటు గొల్లకురుమలను చట్టసభలకు పంపడంతో పాటు ఉన్నత పదవులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపామని, మునుగోడు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు గొల్లకురుమలు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా నాయకుడు జక్కలి విక్రమ్‌యాదవ్, ఎంపీటీసీ దాసరి మమతాగోపాల్, పార్టీ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, నాయకులు వూరె రమేశ్, ఏర్పుల అంజయ్య, చాపల మల్లయ్య, సంకబుడ్డి నర్సింహ, బచ్చనగోని నర్సింగ్ యాదవ్, నున్నగోపుల గిరి, రవి, బీరప్ప పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్‌యాదవ్